# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 04-03-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ స్థిరమైన అభివృద్ధికి వనరుల సమర్థత నిర్వహణ ఎంతో అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- ❖ స్వయం సమృద్ధ భారత్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
- ❖ గుజారాత్‌లోని వన్యప్రాణుల పునవాస కేంద్రమైన వంతాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు ప్రారంభించారు.
- ❖ మహిళలను శక్తివంతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు.
- ❖ ఐసీపీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ ఈరోజు భారత్ ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతోంది.

===============================

స్థిరమైన అభివృద్ధికి వనరుల సమర్థత, నిర్వహణ ఎంతో అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ... దేశంలో మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయని, డిజిటల్ అనుసంధానం అంతరాలను తగ్గిస్తున్నదన్నారు. ఆర్థిక అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చాయనిన్నారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారుల ఉద్యోగం అత్యంత ముఖ్యమైన విధుల్లో ఒకటి అని రాష్ట్రపతి అన్నారు. మారుతున్న కాలం, పెరుగుతున్న అంచనాలు, ప్రభుత్వ కృషి, సామర్థ్యం, పారదర్శకత, సౌలభ్యంతో కూడిన కొత్త యుగానికి నాంది పలికాయని ద్రౌపదిముర్ము మాట్లాడుతూ...

(వాయిస్ 30 సెకన్లు)

================================

గుజరాత్ లోని  వన్యప్రాణుల పునరావాసం, సంరక్షణ కేంద్రమైన వంతారాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ  ఈరోజు ప్రారంభించారు. వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పునరావాసం పొందుతున్న వివిధ రకాల జంతువులతో ప్రధానమంత్రి సరదాగా గడిపారు. సింహాల పిల్లలకు, జిరాఫీలకు ఆహారం అందించారు. అలాగే, జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఎమ్మారై, సీటీ స్కాన్, ఐసీయూ వంటి సదుపాయాలు కలిగిన పశువైద్య వన్యప్రాణుల ఆసుపత్రిని ప్రధానమంత్రి సందర్శించారు. వంతారాలో 2 వేల కంటే ఎక్కువ జాతులు 1.5 లక్షలకు పైగా అంతరించిపోతున్న జంతువులు రక్షించబడుతున్నాయి.

================================

స్వయం సమృద్ధ భారత్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆర్థిక పురోగతిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల యొక్క ప్రాముఖ్యతపై ఈ రోజు జరిగిన ఒక వెబినార్ లో ప్రధానమంత్రి దృశ్యమాధ్యమం విధానంలో ప్రసంగిస్తూ...గత 10 సంవత్సరాల్లో కనబరిచిన సంస్కరణల స్థిరత్వం పరిశ్రమలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలు ఆర్థిక వ్యవస్థపై కరోనా ప్రభావాన్ని తగ్గించాయని, ఇవి భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారడానికి సహాయపడిందన్నారు. ప్రపంచ దేశాలు సైతం భారతదేశంతో తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటున్నాయని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధిలో MSMEలు పరివర్తనాత్మక పాత్ర పోషిస్తున్నాయని ప్రధానమంత్రి పేర్కొంటూ..

(వాయిస్ 38 సెకన్లు)

================================

దేశవ్యాప్తంగా దాదాపు 14 లక్షల మంది మహిళలు పంచాయతీ రాజ్ సంస్థలతో అనుబంధం కలిగి ఉన్నారని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన సశక్త్ పంచాయతీ-నేత్రి అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రసంగిస్తూ.... వివిధ రంగాల్లో మహిళలను శక్తివంతం చేయడానికి ప్రభుత్వం లక్ పతి దీదీ, నమో డ్రోన్ దీదీ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. పంచాయతీ రాజ్ సంస్థలలో నైపుణ్యాభివృద్ధి ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసర ఉందని ఆయన పేర్కొన్నారు.

================================

ప్రపంచ ఆహార అవసరాలను తీర్చగల సామర్థ్యం భారతదేశానికి ఉందని కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖా మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 39వ అంతర్జాతీయ ఆహార ఆతిథ్య ఉత్సవం ప్రారంభ సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రపంచంలోని ప్రతి ఆహార మార్కెట్‌లో ఒక భార త్ కు చెందిన ఒక ఉత్పత్తి ఉంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

విరామం

================================

హైబ్రిడ్ వార్‌ఫేర్, అంతరిక్ష ఆధారిత అడ్డంకులు వంటివి భద్రతా యంత్రాంగానికి సవాలుగా మారాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ ఫర్ ఇంటర్నల్ సెక్యూరిటీ పై జరిగిన సెమినార్‌లో రక్షణమంత్రి మాట్లాడుతూ.. ఉగ్రవాదం ప్రభావిత ప్రాంతాలలో సమస్యలకు మెరుగైన పరిష్కారాలను కనుగొనడానికి నిర్దిష్ట రంగాలపై దృష్టి సారించాలన్నారు. దీని కోసం రక్షణ రంగ సంస్థలు పరస్పరం సహకారంతో పని చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని స్పష్టం చేశారు. రక్షణ రంగంలో పరిశోధన సంస్థ డీఆర్‌డీఓ చేసిన

సహకారాన్ని ప్రశంసిస్తూ.. ఈ సంస్థ అనేక ప్రత్యేక సాంకేతికతలను అభివృద్ధి చేసిందని రాజ్‌నాథ్ సింగ్ ఆయన తెలిపారు.

(వాయిస్ 31 సెకన్లు)

==============================

భారతదేశ సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ 2050 నాటికి 2 ట్రిలియన్ డాలర్లకు పైగా మార్కెట్ ను సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. జైపూర్‌లో జరుగుతున్న ఆసియా పసిఫిక్ 12వ ప్రాంతీయ సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారతదేశ మిషన్ సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ మూడు కీలక సూత్రాలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ఉత్పత్తి వ్యవస్థలు సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ సూత్రాలకు అనువైన పద్ధతులను అవలంభించాలని, తద్వారా వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా పోటీతత్వాన్ని కూడా పెంచుతాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

==============================

ఐసీపీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ ఈరోజు భారత్ ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతోంది. తొలిత టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు భారత్ 265 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్య చేధనలో భారత్ 35 ఓవర్లకు 4 వికెట నష్టానికి 181 పరుగుల చేసింది. భారత విజయానికి 84 పరుగులు చేయాల్సి ఉంది.

==============================

శ్రీలంక జైళ్ల నుంచి విడుదలైన 14 మంది భారత మత్స్యకారులు ఈరోజు చెన్నై చేరుకున్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్ళిన కొంతమంది గత సంవత్సరం డిసెంబర్ 23న, మరికొంత మంది 2025 ఫిబ్రవరి 7న అరెస్టు చేయబడ్డారు. ఈరోజు వారందరినీ భారత అధికారులకు అప్పగించారు. చెన్నై విమానాశ్రయంలో రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు వారిని వారి స్వస్థలాలకు పంపించారు.

==============================

బెంగళూరు ఈస్ట్ రైల్వే స్టేషన్‌లో 3, 4వ లైన్ల పనుల కారణంగా గుంతకల్లు రైల్వే డివిజన్ ద్వారా వెళ్లే పలు రైళ్లకు ఆ స్టేషన్‌లో నిలుపుదలను తొలగించామని రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కాచిగూడ - మైసూరు ఎక్స్‌ప్రెస్, బెంగళూరు - ధర్మవరం, ముంబై-బెంగళూరు, ముంబై-కోయంబత్తూరు, భువనేశ్వర్-బెంగళూరు, దర్భంగ-మైసూరు ఎక్స్‌ప్రెస్ రాకపోకలకు సంబంధించిన రైళ్లను ఈ నెల 13వ తేదీ నుంచి నిరవధికంగా బెంగళూరు ఈస్ట్ రైల్వే స్టేషన్ లో నిలుపుదలను తొలగించినట్లు తెలిపారు.

==============================

అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై చైనా 10 నుంచి 15 శాతం వరకు సుంకాలు విధించింది. సోయాబీన్, పోర్క్, ఇతర ఉత్పత్తులపై 10 శాతం, చికెన్, మొక్కజొన్న, పత్తి వంటి ఉత్పత్తులపై 15 శాతం సుంకాలు విధిస్తున్నామని ప్రకటించింది. ఈనెల 10 నుండి ఇవి అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే అమెరికా చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలను 20 శాతానికి పెంచింది.

==============================

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్  73,085 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై.... చివరికి 96 పాయింట్ల నష్టంతో 72,989 వద్ద ముగిసింది. నిఫ్టీ 36.65 పాయింట్ల నష్టంతో 22,082 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 5 పైసలు మేర బలపడి 87.27గా ఉంది.

================================

================================